# తీరని కోరిక

**- శర్మాజీ**

## ఈ వారం శృంగార కథ

''నేను చెప్పేది వినరా! మంచి ఫిగరు. బొంబాయి పాప. డబ్బులు విషయం నాకొదిలి నువ్వు 'ఊ' అను. అంతా నేను చూసుకొంటా!'' చక చకా చెప్పేస్తున్నాడు మధు.

''స్టాపిట్'' ఇంచుమించు అరచినట్లుగా అన్నాడు చైతన్య.

''మె ఐ కమిన్'' స్ప్రింగ్ డోర్ తెరచుకొని సగం లోపలకి వచ్చి అడిగింది రూపిణి.

రూపిణి అందం నిజంగా అపురూపమే. ఒకసారి చూసినవాళ్ళు ఎప్పటికీ మరచిపోలేనంత అద్భుతమైన అందం ఆమెది.

'స్కై' కలరు స్కర్టు మీద లైట్ కలర్ టీషర్ట్ వేసుకొనుంది. అందులోంచి ఆమె గుండె ఎత్తుల గుట్టంతా బయటి ప్రపంచానికి అర్థమైపోతోంది. పేపరు మడతల్లా అందమైన డిజైనుతో వున్న స్కర్ట్ మోకాలిదాకా వుండి, ఆమె మోకాలి పైభాగం కనిపించీ కనిపించనట్లుగా ఉండి ఆకర్షిస్తోంది.

''కమిన్ రూపిణీ'' చైతన్య అన్నాడు.

మెత్తని కార్పెట్ మీద ఆమె హైహీల్స్ సన్నగా శబ్దం చేస్తుండగా వచ్చి కూర్చొంది.

''అది కాదురా! అంత మంచి అందం మళ్ళీ మనకు దొరకదురా! జస్ట్ వన్ నైట్ చూడు. మళ్ళీ మళ్ళీ కావాలనకపోతే నేను గుండు గీయించుకొంటా!'' ఎంతో రహస్యంగా చెప్పాలని ప్రయత్నిస్తున్నా, ఆ మాటలు రూపిణి చెవులను తాకుతున్నాయి.

''చూడు మధూ! మంచి ఫ్రెండ్‌వి కదా అని నా సమస్యను నీకు చెప్పిన పాపానికి ఇలాంటి కక్కుర్తి పనుల్లోకి నన్ను లాగకు. మనసు స్పందింపజేసిన శరీరాలే మనిషికి సుఖానిస్తాయి. మర మనుషుల్లా ఎలా పడితే అలా, ఏది పడితే దానితో అనుభవాన్ని పంచుకోవడం నావల్ల కాదు. ప్లీజ్ గో అవే!''

''ఓ.కే. గడచిపోయిన వయసు, జారిపోయిన అవకాశం మళ్ళీ కావాలన్నా దొరకవు. నీ ఇష్టం. వస్తా!'' అని రూపిణి వైపు క్రింద నుంచి పైదాకా తనివితీరా చూసి వెళ్ళిపోయాడు మధు.

చైతన్య మానసికంగా ఆందోళనగా వున్నట్లు గమనించింది రూపిణి. ప్రక్కనే వున్న ఫ్రిజ్ లోంచి వాటర్ తీసి గ్లాసులో పోసి అందించింది.

''థాంక్యూ'' కృతజ్ఞతగా ఆమెను చూసి తృప్తిగా త్రాగాడు.

లాడ్జీలకు తను ఎప్పుడూ రాలేదు. అందువల్ల ఒంటరిగా ఒకే రూములో వుండాలంటే భయం వేసిందామెకు. అలాగనీ... చైతన్యతో కలిసి ఒకే రూములో వుంటే... పెళ్ళికాని తనూ... పెళ్ళయిన అతనూ...

ఆ డిపార్టుమెంటులో డిప్యూటీ డైరక్టర్‌గా వుంటున్న చైతన్య దగ్గర సంవత్సరం నుంచి పర్సనల్ సెక్రటరీగా పనిచేస్తోంది రూపిణి. రెండు మూడుసార్లు అతనితో సింపోజియాలకు వెళ్ళింది. ఒకసారి విజయవాడ మీటింగ్‌కు వెళ్ళినప్పుడు జరిగిన సంఘటన ఇద్దరూ ఎప్పటికీ మరువలేరు.

రిసిప్షన్ కౌంటర్ దగ్గరకు వచ్చారిద్దరు.

''రూపిణీ! చెరొక సింగిల్ రూం తీసుకొందాం. ఓ.కే!'' అడిగాడు చైతన్య.

లాడ్జీలకు తను ఎప్పుడూ రాలేదు. అందువల్ల ఒంటరిగా ఒక రూములో వుండాలంటే భయం వేసింది ఆమెకు. అలాగనీ... చైతన్యతో కలసి ఒకే రూములో వుంటే... పెళ్ళికాని తనూ... పెళ్ళయిన అతనూ... ఏమైనా జరిగితే! నో. ఆయన చాలా రిజర్వుడు మనిషి. ఆయన గురించి చెడుగా ఆలోచించటం తప్పు.

''ఇద్దరం ఒకే రూములో వుందాం సార్!'' భయంగా అంది.

ఆమె కళ్ళలోని భయాన్ని గుర్తించాడు చైతన్య. డబుల్ రూమ్ తీసుకొన్నాడు.

స్టార్ హోటల్ కనుక చాలా అనుకూలంగా వుందారూము. ముందు చిన్న డ్రాయింగ్ రూములా పార్టిషన్ పెట్టారు. వెనుక డబుల్ బెడ్స్ జాయింట్ వేసి వున్నాయి. వాటిని చూడగానే ఉలిక్కిపడింది రూపిణి. వాటి మీద తనూ.. చైతన్య...!

ఏదో సినిమాలోని హీరో హీరోయిన్ల సీను కళ్ళ ముందు కదిలింది.

''రూపిణీ! టేక్ బాత్. ఈలోపు టిఫిను ఆర్డరిస్తాను'' ఆమె ఆలోచనల్ని అడ్డుకొంటూ అన్నాడు.

ఆమె టవలు, బట్టలు తీసుకొని బాత్‌రూంలోకి వెళ్ళింది.

ఒంటిమీదున్న ఒక్కొక్క బట్ట తీసేస్తుండగా తన శరీరంలో ఏవో కొత్త మెరుపులు, మార్పులు కనిపిస్తున్నట్లుగా అనిపించింది.

ఎదురుగా వున్న విశాలమైన అద్దంలో నగ్నంగా వున్న తన శరీరాన్ని చూసుకోగానే ఒక్కసారిగా ఏదో సిగ్గు బిడియం కలిగాయి. బెదురుగా తలుపువైపు చూసింది. బోల్టు వేసి వుంది. ధైర్యం వచ్చిన దానిలా తన శరీరాన్ని అద్దంలో క్రింద నుంచి పైదాకా చూడటం మొదలు పెట్టింది.

గుండ్రని అరటి బొంతల్లా బొద్దుగా నునుపు తేలివున్నాయి ఆమె తొడలు. కొంచెం పైకి రాగానే మూడు రోడ్లకూడలిలా ఉన్న ఆ ప్రదేశాన్ని తన వేలివేళ్ళతో సుకుమారంగా తాకగానే ఒళ్ళంతా

తిమ్మిరెక్కినట్లయ్యింది. రాత్రి బస్సులో తన ప్రక్కన కూర్చొని నిద్రపోతున్నప్పుడు చైతన్య చెయ్యి ఆమె ఒడిలో పడి ఆ ప్రదేశంలో అతని వేళ్ళు ఆనుకొన్నప్పుడు జరిగిన అలజడి గుర్తుకొచ్చి సిగ్గుపడింది. ఇంకొంచెం పైకి రాగానే పెట్టికోట్ బిగుతువల్ల వున్న నడుము వంపులో కొంచెం ఎర్రగా కందిన చోట అరచేత్తో రాసుకొంది. అప్పుడు దాని అర్థం కాలేదు తను 'బ్రా'ను విప్పలేదని. ముందు వైపున్న రెండు హుక్స్ 'ఫ్రీ' చెయ్యగానే ఆ 'రెండు' అణచిపెట్టిన స్ప్రింగ్ బంతుల్లా స్వేచ్ఛగా ఎగిసిపడ్డాయి.



"నిన్ను పెళ్ళి చేసుకొన్నవాడికి 'చేతి పని' ఎక్కువేనే!" అన్న తన ఫ్రెండ్ సోని మాటలు గుర్తుకొచ్చాయి. నవ్వుకొంది.

షవర్ లోంచి పడుతున్న చల్లటి నీళ్ళు వెచ్చని శరీరాన్ని చల్లబరుస్తూ క్రిందకు జారిపోతున్నాయి.

స్నానం ముగించి బయటకు వచ్చి ఎదురుగా వున్న దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపడింది. అంతకు ముందు జాయింట్ వేసి వున్న బెడ్స్ విడివిడిగా, దూరంగా జరపబడి వున్నాయి. చైతన్య సంస్కారానికి ఆనందం కలిగింది.

సాయంత్రం మీటింగ్ అయిపోగానే లాడ్జికి వచ్చిన తరువాత చైతన్యను ఫ్రెండ్స్ బయటకు తీసుకెళ్ళారు. రూపిణి ఒంటరిగానే రూములో వుండిపోయింది.

రాత్రి పదకొండు దాటాకా వచ్చాడు చైతన్య. రూములోకి వస్తూనే తన బెడ్ మీద వాలిపోయాడు.

"సార్, మీల్స్ తెచ్చి వుంచాను" చెప్పింది రూపిణి.

"సారీ రూపిణీ! నాకు తలనొప్పిగా వుంది. నువు తినెయ్" కళ్ళు తెరవకుండానే అన్నాడు.

కొన్ని క్షణాలు గడిచాయి.

అతని నుదుటిమీద వెచ్చని స్పర్శ తగిలి ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు. 'పెయిన్ బామ్' రాస్తోంది రూపిణి. ఆశ్చర్యపోయాడు.

"రూపిణీ."

"ప్లీజ్... లెట్ మి సర్వ్ సార్."

"నే...ను. నేను డ్రింక్ చేసి వున్నాను రూపిణీ" ముద్దగా అన్నాడు.

అతని మాటలలో తప్పు చేశానన్న భావన కనిపిస్తోంది. ఆ మాటలు పట్టించుకోని దానిలా లేచి అతని షూస్ విప్పింది.

ఒక దేవతను చూస్తున్నట్లుగా ఆమెనే తదేకంగా చూస్తున్నాడు చైతన్య.

అమాంతం లేచి వెళ్ళి ఆమె ఒళ్ళో తల పెట్టుకొని చిన్న పిల్లాడిలా ఏడుస్తున్నాడు.

ఆమె అతని తల నిమురుతూ జాలిగా చూస్తోంది.

"ఇంతటి అభిమానాన్ని, ఆదరణని నేనింత వరకు పొందలేదు" కన్నీళ్ళతో అన్నాడు.

"సార్... మీరొక చిన్న పిల్లాడిలా కనిపిస్తున్నారు. నాకు తెలుసు మీ అంతరంగంలోని సంఘర్షణ."

అవును రూపిణీ! నా పసి మనసుకు ఆలంబన ఇప్పటి వరకూ దొరకలేదు. నా భార్య కేవలం నా హోదాను, సంపాదనను చూసి వచ్చిందే కానీ, నా కోసం కాదు. కార్లలో తిరగటం, క్లబ్బులలో గడపటమే ఆమెకు ముఖ్యం. ఈ జీవితం నా వల్ల కావటంలేదు రూపిణీ" అంటూ కన్నీళ్ళతో ఏడ్చాడు.

అతని తలను పైకెత్తి, కన్నీళ్ళను తుడుస్తూ—

"ఒక ఆడా... మగా... స్నేహాన్ని ఈలోకం భరించలేదు. విమర్శను తట్టుకొనే శక్తి మనకు లేదు, లేవండి అన్నం తిందాం" అని లేచిందామె.

రూములో డిమ్ లైటు వెలుగుతోంది.

చెరొక మంచం మీద పడుకొని వున్నారు. ఇద్దరూ కళ్ళు మూసుకొనివున్నా, మనసుల్లో రకరకాల ఆలోచనలు గుసగుస చేస్తున్నాయి.

"ఆశ్చర్యంగా వుంది. ఇంతవరకూ ఏ మగాడికి అంత దగ్గర అవ్వలేదు, అంత దగ్గరగా రానీయలేదు. ఈ రోజు ఎందుకిలా జరిగింది! ఆయనంటే నాలో ఇష్టమా... లే...క... ప్రేమా! నా చనువును అపార్థం చేసుకొని మామూలు మగాళ్ళలా ప్రవర్తించని ఆయన చాలా గ్రేట్! అలాంటి భర్త నాకే... దొరికితే...! ఛీ, పిచ్చి ఆలోచనలు."

"ఎంత మంచి మనసామిది. ఆ స్పర్శ కోసమే నా ఆరాటం. నా కలల రాణి దిగినట్లయ్యింది. మనసూ... శరీరం... ఆమె పొందుకోసం, కౌగిలి కోసం కోరికతో అల్లాడుతున్నాయి. నో, ఓదార్చటం కోసం చేరువయిన ఆమెతో ఇంకొక రకంగా ప్రవర్తిస్తే, నా మీదున్న నమ్మకం గౌరవం పోతాయి. నేను హద్దులో ఉండటం మంచిది."

అలా ఆలోచిస్తూ, ఇద్దరూ తమకు తెలియకుండానే నిద్రలోకి జారుకున్నారు.

మంచివాళ్ళు తప్పు చెయ్యరు. చెయ్యాల్సిన పరిస్థితి, తెగింపు వస్తే ఎవ్వరూ వాళ్ళను ఆపలేరు.

గతంలోకి వెళ్ళిన ఇద్దరూ... టెలిఫోన్ శబ్దానికి ఉలిక్కిపడి సర్దుకొన్నారు.

అతని కేబిన్‌లో వుండగా ఫోన్ వస్తేఆమే తీసి మాట్లాడుతుంది.

# అభ్యంతరం లేదట!



నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు. అర్ధ నగ్నంగా నటించమంటే సినిమాలు వదులుకునే అమ్మాయిల్ని చూస్తే నాకు చచ్చేంత జాలేస్తుంటుంది. అసభ్యంగా, అసహ్యకరంగా కనిపించనంత వరకు ఏ టైపు దుస్తులు ధరించమన్నా నాకు అభ్యంతరం లేదు. అదీగాక ఈ రంగంలో నిలదొక్కుకోవాలంటే ఏదైనా చూపించక తప్పదు. అందాలతో (కను) విందు చేయక తప్పదు— అంటోంది కరిష్మాకపూర్.

"హలో పి.ఎ.టు డిప్యూటీ డైరక్టర్ హియర్."

"ఏమ్మా! మా ఆయన గదిలోనే వున్నావా! నాకు తెల్సు వుంటావని. ఏం చేస్తున్నారిద్దరూ! ఆఫీసులో శృంగార లీలలు జరిపే మిమ్మల్ని ఏం చేసినా పాపం లేదు. ఒంటిమీద బట్టలున్నాయా, లేవా! లేకపోతే సర్దుకొని ఫోను ఆయనకివ్వు."

ఆ మాటలకు రూపిణి కళ్ళలో కన్నీళ్ళు వచ్చాయి. ఇది మొదటిసారికాదు. ఇంతకు ముందు కొన్నిసార్లు అంతకన్నా పచ్చి మాటలు ఆమె నుంచి వింది.

"హూ ఈజ్ దట్ రూపిణి!

మౌనంగా అతనికి ఫోను అందించి బయటకు వెళ్ళింది రూపిణి.

"హలో..."

"చాల్లెండి బడాయి. దాంతో మీరు చేసే రాసలీలలు నాకు తెలియవనుకోకండి. ఒళ్ళో కూర్చోబెట్టుకొని దాన్ని బాగా ముద్దు చేస్తున్నట్లున్నారు పాపం. దానికి బుద్ధి లేకపోతే, మీకయినా ఉండక్కర్లా!"

## దిగంబర బార్

"రెడ్‌హాట్" అనే పేరుగల ఈ దిగంబర బార్ 1576లో లండన్‌లో స్థాపించబడింది. ఆ పానశాలలో ఒంటినిండా దుస్తులు ఉన్న స్త్రీలకు ప్రవేశం లేదు. ఎంత ధనవంతులైనా స్త్రీలు ఆ బార్‌కు రాదల్చుకుంటే పూర్తిగా నగ్నంగా తయారు కావలసిందే. పెళ్ళి అయిన కాకపోయిన ఈ నిబంధన పాటించి తీరాల్సిందే. కాని 30 ఏళ్ళ నుంచి పెళ్ళి అయిన స్త్రీలకు ఈ నియమాన్ని వర్తింపచేయడం మానుకున్నారు.

— డి. రమ.

"స్టూపిడ్ కాంతం" కోపంగా అన్నాడు చైతన్య.

"ఆ... ఆపుతానులెండి. మీరెలా ఏడిస్తే నాకేంటి! డ్రైవర్ని పంపుతున్నాను రెండువేలివ్వి పంపండి" అని తనే ఫోన్ కట్ చేసింది.

దీర్ఘంగా నిట్టూర్చాడు చైతన్య.

రోజులు మారుతున్నాయి. రూపిణి చైతన్యతో చాలా ముభావంగా వుంటోంది. పూర్వంలా ఇద్దరి మధ్య 'పర్సనల్ టచ్' కరువయ్యింది. ఆ పరిస్థితి ఇద్దరి మనసులను తెగ బాధపెడుతోంది. కానీ ఎవరూ ఎవరితో ఆ విషయం గురించి చెప్పుకోలేకపోతున్నారు.

తన ముందున్న ఫైలు చూసి, 'షాక్' అయి రూపిణిని వెంటనే తన దగ్గరకు రమ్మని 'ఇంటర్ కమ్'లో చెప్పాడు.

ఆమె వచ్చి మౌనంగా కూర్చొని డిక్టేషన్ బుక్ తెరిచింది.

'రూపిణీ.. లాంగ్ లీవ్ పెట్టావా!' బాధగా అడిగాడు.

ఆమె తలెత్తి అతని ముఖంలోకి చూసింది. అతని కళ్ళలో కన్నీళ్ళే తక్కువ. చిన్న పిల్లాడిలా బేలగా అడిగిన అతనిని చూసి చలించిపోయింది. తనను తాను సర్దుకొని...

"ఆ... అవునండీ! మా ఊరు వెళ్తున్నాను. ఈ విషయాన్ని ఆఫీసు అయ్యేలోపు నేనే మీతో చెబుదామని అనుకొన్నాను. టిక్కట్టు కూడా రిజర్వు చేసుకొన్నాను."

"త...ప్ప...దా!" అతని కళ్ళలో తడి.

"అవును సార్" అని ఒక్క క్షణం ఆగి—

"నాదో చిన్న రిక్వెస్ట్ సార్" అందామె.

"ఏంటది!"

"సాయంత్రం డిన్నర్‌కి మీరు మా ఇంటికి రావాలి. ఈ రోజు ఆఖరి రోజు కదా! మీతో గడపాలనుకొంటున్నాను ప్లీజ్... వస్తారు



## రెడీ అయిన రవీనా

ఒళ్ళు కనిపించేలా నటించనన్నందుకే కొన్ని సినిమాల్లో వచ్చిన అవకాశాలు వేజార్చుకోవలసి వచ్చింది. నిజానికి 'ప్రేమఖైదీ' చిత్రంలో కరిష్మా స్థానంలో నన్ను చెయ్యమని అడిగారు. అయితే బికినీలో కనిపించేందుకు నేను ఒప్పుకోకపోవడం వల్లే ఆ చిత్రాన్ని నేను పోగొట్టుకోవలసి వచ్చింది. రోజులు మారుతున్నాయి. ఇప్పుడు ఎటువంటి దుస్తుల్లో, ఏ సీన్‌లో నటించమన్నా ఒప్పుకోవాల్సిందే— అంది రవీనాటాండన్.

కదూ!''

ఈసారి ఆమె మాటల్లో బాధ తొంగి చూసింది.

అతని సమాధానం కోసం ఎదురు చూడకుండానే లేచి వెళ్ళింది.

మూగ మనసుల్లోని 'ప్రేమ' మూగగానే రోదిస్తుంది. వెలికితీసే అవకాశం వస్తే... ఉప్పెనలా ఉరుకుతుంది.

''చైతన్యకు ఇష్టమైన బిస్‌బెళాబాత్, ఫ్రూట్ సలాడ్ వేసింది రూపిణి.

ఇద్దరూ తృప్తిగా భోజనం ముగించారు.

ఆ రాత్రంతా ఆమెతో అలాగే గడపాలన్న ఆశ, అతనిని దహించేస్తోంది. కానీ... పెళ్ళికాని ఆమెకు ఆ విషయం ఎలా చెప్పాలి! చెబితే తనను అపార్థం చేసుకొంటుందేమో! అన్న సందేహం పదేపదే అడ్డువస్తోంది.

చైతన్యతో అలా గడపాలని ఎప్పటినుంచో ఎదురు చూసిందామె. అతని మీద తనకు ఇష్టమే... కాకుండా 'కోరిక' కూడా ఉందని మనసు చెబుతోంది. కానీ అతనిని ఆ రాత్రికి ఉండిపొమ్మని ఎలా చెప్పాలో అర్థం కావటం లేదామెకు.

''సో...గుడ్ న్యూస్ చెప్పావు. కంగ్రాట్స్. శుభలేఖ పంపటం మరచిపోవుగా!''

సమాధానంగా చిరునవ్వు నవ్విందంతే.

''పెళ్ళవ్వగానే వచ్చేస్తావా!''

'లేదుసార్. మ్యూట్యువల్ ట్రాన్స్‌ఫర్ కోసం ప్రయత్నిస్తున్నాను. అది అయ్యేదాకా లాంగ్‌లీవ్‌లోనే వుంటాను' తలవంచుకొని చెప్పింది.

చైతన్య లేచాడు.

''ఓ.కే... రూపిణీ! ఆల్ ద బెస్ట్. గుడ్ నైట్!'' అని బయటకు కదిలాడు.

అతన్ని విడిచిపెట్టలేని వేదన 'లావా'లా పొంగింది. సోఫాలో కూలబడి కుళ్ళి కుళ్ళి ఏడుస్తోంది. కొన్ని గంటలైనా ఆ ఉత్తముడి ప్రేమను సొంతం చేసుకోవాలని ఆశపడింది. అతనికి కరువయిన అనుభూతిని మనసారా అందివ్వాలనుకొంది.

పొగిలి పొగిలి ఏడుస్తున్న ఆమె భుజాలపైన వెచ్చని తాకిడి.

ఉలిక్కిపడి కన్నీళ్ళతో చూసింది.

చై...త...న్య!

గట్టుతెగిన ఏరులా అతనిని హత్తుకుపోయింది అతను కూడా ఆమెను వదులుకోలేని బిగువుతో తన రెండు చేతుల మధ్య బంధించాడు.

ఎక్కడెక్కడ, ఎన్నెన్ని ముద్దులు పెట్టున్నారో ఇద్దరికీ లెక్కలేదు.

తమకు తెలియని తన్మయత్వంతో ఒకరినొకరు అల్లుకుపోతూ, ఒకరి చేతులు ఇంకొకరి శరీరం మీద దేనికోసమో వెతుకుతున్నాయి.

ఇద్దరి మధ్య ఆమె గుండ్రని 'ద్వయం' ఒత్తుకు పోతున్నాయి.

కోరిక నిండిన కళ్ళను మూసుకొంటూ, అతని పెదాలను తన పెదాలతో ఆక్రమించు కొందామె.

చైతన్యలోని 'చైతన్యం' కోడెత్రాచులా లేచి ఉరికింది.

అంతకు ముందు అతను మరచివెళ్ళిన జేబు రుమాలు నిశ్చలంగా చూస్తోంది.

## ఇలా చెప్పారు!

1) తల్లి తండ్రులిచ్చేది కేవలం పాంచభౌతిక శరీరమే. గురుడన్ననో మోక్ష మార్గమును ప్రదర్శించమన్నాడు. మేమాల్‌ని బిడ్డలం ఆయన తపః ఫలమును అనుభవించు మానసిక పుత్రులం.

—శ్రీ వివేకానందస్వామి

2) మనుష్యుడు ఈశ్వర— తత్వాన్ని సాక్షాత్కార మొనర్చుకోవలెను. ఈశ్వర— సత్తను అనుభూత మొనర్చుకోవాలి. ఈశ్వరుని చూడాలి. ఈశ్వరునితో సంభాషించాలి. ఇదే మత సంగ్రహం.

—ఒక వేదాంతి

3) స్వార్థపూరిత ప్రేమ, నాది అన్న మమకారం అధికం చేస్తుంది.

—శ్రీ చైతన్య మహాప్రభువు

4) తమ విద్యాహంభావం, కులశ్రేష్టత, ధనగర్వం మొదలైన ఎక్కువ అహంకారమున్న వారు భగవంతుని కరుణ పొందలేరు.

—శ్రీ కృష్ణచైతన్య

5) ఓ దైవమా! పరులెవ్వరి దగ్గరకు వెళ్ళి యాచించకుండా ఉండేలా నీ కరుణ నాకు తెలియాలి.

వేరేవరయినా వచ్చి నన్ను యాచించినప్పుడు లేదని చెప్పకుండా నా మనస్సు ఉండేటట్లు నీ దయ నాకు తెలియాలి.

ఓ ఈశ్వరా! మోహం, అసూయ మొదలైన చెడుగుణాలు నీకు సాష్టాంగ నమస్కారం చెయ్యకుండా నా మనసునుండి తొలగించలేను.

—ఒక తత్త్వవేత్త

6) అహంకార రహితుడైన వాని హృదయంలోనే ఈశ్వరుడు నెలకొనును. అపరిపక్వమగు ''నేను'' తొలగిన కొలదీ భగవద్భావము ప్రతి ష్ఠితమగుచుండును.

—శ్రీ వివేకానందస్వామి

7) కాలం తప్పకుండా స్నానం చెయ్యటం ద్వారా, కాయగూరలు తినడంవల్ల ముక్తి దొరుకుతుందనుకుంటే చేపలకు, పక్షులకే ముందు ముక్తి లభిస్తుంది.

—కబీరు

8) నిజాయితీగా సంపూర్ణ హృదయంతో శ్రద్ధా ప్రయత్నాలతో చేసిన ఏ పనైనా ఎన్నటికీ నష్టపోదు.

— ఒక విజ్ఞాని

9) సుఖమునకు ఆశ్రయభూతమగునది మనస్సు. మనోజయం పొందిన వాడు ఒక్కడే సౌఖ్యాన్ని పొందగలడు. తదితరులెవ్వరికి శాంతిలేదు.

—శ్రీ వివేకానందస్వామి

సేకరణ: ముద్దా రమణమూర్తి